GITAM
(DEEMED TO BE UNIVERSITY)
(Estd. u/s 3 of the UGC Act, 1956)
VISAKHAPATNAM * HYDERABAD * BENGALURU
NAAC accredited with A+ Grade

గీతం డీమ్డ్
విశ్వవిద్యాలయం
విశాఖపట్నం

# గీతం'వర్సిటీ నుంచి 3200 మందికి ఉద్యోగాలు

## గీతంలో విద్యార్థుల విజయోత్సవం

దేశంలోని ప్రముఖ డీమ్డ్ విశ్వవిద్యాలయాలలో ఒకటిగా పేరొందిన గీతం విశ్వవిద్యాలయం నుంచి ఈ ఏడాది రికార్డు స్థాయిలో 3200 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారు. దాదాపు 150 కి పైగా ప్రముఖ కంపెనీలు గీతం ప్రాంగణాలలో నిర్వహించిన నియామకాల ద్వారా ఈ ఘనతను సాధించినట్లు విశ్వవిద్యాలయం సోమవారం తేది 26-03-2018 న నిర్వహించిన ఎచీవర్స్ డే విజయోత్సవ సభలో వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు ప్రకటించారు. ఇంజనీరింగ్‌తో పాటు అంతర్జాతీయ వాణిజ్యం, ఎంబిఎ, బిబిఎమ్, ఫార్మశీ, ఎమ్మెస్సీ కోర్సులను అభ్యసిస్తూ ఆఖరి సంవత్సరం పూర్తి కాక ముందే ప్రాంగణ నియామక పత్రాలను అందుకోవడం విశేషం అని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగాలు సాధించిన వారిలో ఇంజనీరింగ్ నుంచి అత్యధిక వేతనం రూ. 12.45 లక్షల వార్షికవేతనం ఇద్దరు విద్యార్థులకు లభించగా ఎంబిఏ ఆఖరి సంవత్సరం చదువుతున్న నలుగురు విద్యార్థులకు రూ 12.10 లక్షల వేతనం లభించిందని తెలిపారు. హైదరాబాద్ ప్రాంగణంలో జరిగిన నియామకాలలో ముగ్గురు ఇంజనీరింగ్ విద్యార్థులకు రూ 11 లక్షల వార్షిక వేతనం లభించిందన్నారు.

గీతం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో అత్యధిక సంఖ్యలో విద్యార్థులను ఉద్యోగస్తులుగా ఏటా అందిస్తున్న ఘనత గీతం విశ్వవిద్యాలయందేనని పేర్కొన్నారు. ఉన్నత విద్యా రంగంలో అత్యున్నత ప్రమాణాలు పాటిస్తున్నందుకు గాను యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 'అటానమీ' (స్వయం ప్రతిపత్తి) హోదాను కల్పించింది. అలాగే కేటగిరి '1' విద్యా సంస్థగా గుర్తింపు ఇచ్చిందని వైస్-ఛాన్సలర్ వెల్లడించారు.

ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు గీతం విద్యా సంస్థల ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.రామకృష్ణారావు ప్రశంసా పత్రాలను అందజేశారు. గీతం విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలను అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దుతున్నామని, విద్యార్థులను దేశం గర్వించే మానవ వనరులుగా తీర్చిదిద్దటం తమ లక్ష్యమని ఆయన ప్రకటించారు.

గీతం ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ ఎమ్.గంగాధరరావు మాట్లాడుతూ విద్యార్థులు ఉద్యోగుల సాధనతో పాటు దేశం గర్వించదగ్గ పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని సూచించారు. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో పాటు మేనేజ్‌మెంట్ నిపుణతను జోడించి కొత్త పరిశ్రమల స్థాపనకు ముందుకు రావాలన్నారు.

రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు, ప్రిన్సిపాల్స్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్, ప్రొఫెసర్ వేంకటేశ్వర్లు, ప్రొఫెసర్ ఎస్.గణపతి, ప్రొఫెసర్ రాజ్‌గోపాల్, మోహన్, ప్రొఫెసర్ షీలా, ప్లేస్‌మెంట్ అధికారులు కెప్టెన్ గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రాంగణ నియామక పత్రాలను అందుకున్న విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ సందర్భంగా తమ స్పందనను తెలియజేశారు.

**తేది: 26-3-2018,** **ఎన్.వి.నరసింహం**

**విశాఖపట్నం.** **పత్రికా సంబంధాల అధికారి**